1 St Year Happy Work Anniversary.
షణ్ముఖ SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
Good for Health
Best for Readers
సంపుటి : 2 సంచిక : 208 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 24 జూన్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు
VOLUME : 02 ISSUE : 208 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 24 June 2025 PAGES : 8 PRICE : 3/-

# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు...



అదే రోజున ఆటోడ్రైవర్లకు ఆర్థికసాయం: సీఎం చంద్రబాబు

ఏడాది పాలన పూర్తి

అమరావతిలో కూటమి ప్రభుత్వ కార్యక్రమం సుపరిపాలనలో తొలి అడుగు

హాజరైన సీఎం చంద్రబాబు

స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047 లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడి

గత వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని విమర్శ

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 23)

డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలో ఉంటే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందో ఏడాది కాలంలోనే చేసి చూపించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అమరావతిలో కూటమి ప్రభుత్వం 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఊహించిన దానికంటే ఎక్కువగానే పనులు చేశామని, స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన అనుభవంతో, ప్రతిసారీ సమర్థవంతమైన, సుపరిపాలన అందించానని గుర్తుచేశారు.

**గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రానికి తీవ్ర నష్టం :** ముఖ్యమంత్రి చంద్రబాబు గత వైసీపీ ప్రభుత్వ విధానాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వారి అసమర్థ పాలన వల్ల రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, పెట్టుబడిదారుల్లో విశ్వాసం దెబ్బతిన్నదని ఆరోపించారు. మూడు రాజధానుల ప్రతిపాదనతో రాష్ట్ర ప్రగతి ఆగిపోయిందని, ఈ 'మూడు ముక్కలాట'తో రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని, వైసీపీ హయాంలో నిధులు పక్కదారి పట్టి దుర్వినియోగం అయ్యాయని విమర్శించారు.

**అధికారంలోకి రాగానే కీలక నిర్ణయాలు, సంక్షేమానికి పెద్దపీట :** తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ వంటి కీలక దస్త్రాలపై సంతకాలు చేశామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 213 అన్న క్యాంటీన్ల ద్వారా కేవలం 5 రూపాయలకే భోజనం అందిస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, అదే రోజున ఆటో డ్రైవర్లకు కూడా ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. 'తల్లికి వందనం' పథకం హామీని నిలబెట్టుకున్నామని, అడ్మిషన్లు పూర్తయిన తర్వాత ఒకటో తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని -మిగతా 2లో

# కేంద్రం నుంచి రావాల్సిన నిధులను సాధిస్తాం: పురందేశ్వరి

మేనిఫెస్టో హామీలన్నీ నెరవేరుస్తామన్న పురందేశ్వరి

అవినీతి రహిత, పారదర్శక పాలన అందిస్తామని స్పష్టీకరణ

అమరావతి రైతులకు అండగా ఉంటామని వెల్లడి

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 23)



ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామని, అవినీతికి ఏమాత్రం తావులేని పారదర్శక పాలన అందిస్తామని ఆమె తెలిపారు. విజయవాడలో జరిగిన 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఎన్డీయే ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని పురందేశ్వరి తెలిపారు. "అమరావతి రైతులకు మేం అండగా ఉంటాం. వారికి ఇవ్వాల్సిన పరిహారం అందజేసి న్యాయం చేస్తాం" అని ఆమె భరోసా ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయడం తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని, కేంద్రం నుంచి రావాల్సిన నిధులను సాధిస్తామని చెప్పారు. విశాఖపట్నం నగరాన్ని ఆర్థిక రాజధానిగా, ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతామని, పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేస్తామని పురందేశ్వరి పేర్కొన్నారు. రాష్ట్ర యువతకు ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే ఉద్యోగాల భర్తీకి -మిగతా 2లో

# తాట తీస్తాం, భూస్థాపితం చేస్తాం వంటి మాటలతో విలువ తగ్గించుకోవద్దు

జగన్ పర్యటనలో పోలీసుల వైఫల్యంపై బొత్స తీవ్ర ఆగ్రహం

ఎస్పీ మాట మార్చడం వెనుక రాజకీయ ఒత్తిళ్లున్నాయని ఆరోపణ



(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 23)

రాష్ట్రంలో రాజకీయాలు పూర్తిగా దిగజారిపోయాయని ఆవేదన రాష్ట్రంలో రాజకీయాలు పూర్తిగా దిగజారిపోయాయని, పరిస్థితులు అత్యంత దయనీయంగా మారాయని వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శించారు. విశాఖపట్నంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, వైసీపీ అధినేత జగన్ పర్యటనలో జరిగిన ప్రమాదం విషయంలో పోలీసుల వైఖరి, ఆ తర్వాతి పరిణామాలు చూస్తుంటే ప్రభుత్వ తీరు స్పష్టమవుతోందన్నారు. ప్రమాదం జగన్ వాహనం వల్ల కాకుండా వేరే వాహనం వల్ల జరిగిందని తొలుత జిల్లా -మిగతా 2లో

# కూటమి అధికారంలోకి రాకపోయి ఉంటే...

ఏపీ ఏమైపోయేదో ఆలోచించడానికే భయం వేస్తోంది: పవన్ కల్యాణ్

గత వైసీపీ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్న పవన్

అరాచకాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

ఆర్థిక వ్యవస్థను చంద్రబాబు గాడిలో పెడుతున్నారన్న డిప్యూటీ సీఎం

రాష్ట్రానికి మోదీ పూర్తి అండగా నిలుస్తున్నారని వ్యాఖ్య

ఏడాది కాలంలో రాష్ట్రానికి రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని వెల్లడి

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 23)

కూటమి ప్రభుత్వం ఏర్పడి విజయవంతంగా ఏడాది పాలన పూర్తి చేసుకుందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. రాష్ట్ర శ్రేయస్సే తన ప్రథమ ప్రాధాన్యమని, 2019లో అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం విధ్వంసకర పాలన సాగించిందని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన 'సుపరిపాలనలో తొలి అడుగు' అనే కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలు అనేక కష్టనష్టాలకు గురయ్యారని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో అధికారులు కూడా భయంతో విధులు నిర్వర్తించాల్సి వచ్చిందని, చివరికి నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబుని సైతం పలు రకాలుగా వేధించారని ఆయన గుర్తుచేశారు. "వైసీపీ పాలన చూసిన తర్వాత, ఆంధ్రప్రదేశ్‌కు అసలు భవిష్యత్తు -మిగతా 2లో



# 'రహస్య' చేతుల్లో.. ఖమేనీ భద్రత



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జూన్ 23)

ఆపరేషన్ 'రైజింగ్ లయన్' పేరిట ఇరాన్ పై ఇజ్రాయెల్ తన దాడులను మరింత తీవ్రతరం చేసింది. మరోవైపు.. అణుకేంద్రాలే లక్ష్యంగా అమెరికా సైతం విరుచుకుపడింది. ఈ పరిణామాలతో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ఇప్పటికే సురక్షిత బంకర్‌లోకి చేరుకున్నట్లు తెలుస్తోంది. ఎవరికీ తెలియని అత్యంత రహస్య, ఉన్నతస్థాయి విభాగం ఆయనకు భద్రత కల్పిస్తున్నట్లు సమాచారం. సుప్రీం లీడర్ కనుసన్నల్లో నడిచే ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ సీనియర్ అధికారులకూ ఆ విభాగం గురించి తెలియదట.ఇజ్రాయెల్ నిఘావర్గాలు ఇప్పటికే తమ ప్రభుత్వంలోని వివిధ స్థాయుల్లోకి చొరబడినట్లు ఇరాన్ అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలోనే సుప్రీం లీడర్ భద్రత కోసం ఎవరికీ తెలియని అత్యంత రహస్య యూనిట్‌ను రంగంలోకి దించినట్లు సమాచారం. ముందుగానే తనిఖీ చేసిన సిబ్బంది ఆయనకు రక్షణగా ఉన్నట్లు టెహ్రాన్ వర్గాలను ఉటంకిస్తూ ఓ అంతర్జాతీయ వార్తాసంస్థ తెలిపింది. -మిగతా 2లో

# చర్చలు, దౌత్యంతో ఉద్రిక్తత సడలించుకోండి



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జూన్ 23)

పశ్చిమాసియాలో యుద్ధ పరిణామాలపై భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తంచేశారు. చర్చలు, దౌత్యం ద్వారా ఉద్రిక్తతల్ని సడలించుకోవాలని పిలుపునిచ్చారు. ఇరాన్ అణుకేంద్రాలపై అమెరికా దాడుల నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ ఆదివారం మోదీతో ఫోన్లో మాట్లాడారు. ప్రస్తుత దాడులను ఆపేయాలని, శత్రుత్వాన్ని తగ్గించుకోవాలని మోదీ ఈ సందర్భంగా కోరారు. ప్రాంతీయంగా వీలైనంత త్వరగా శాంతి, సుస్థిరతలను పునరుద్ధరించాలంటే చర్చలే మార్గమని గట్టిగా చెప్పారు. ప్రస్తుత పరిస్థితిపై ఇరువురూ సమగ్రంగా చర్చించుకున్నామని సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించారు. శాంతి, మానవత్వాల వైపే భారత్ ఉంటుందని చెప్పారు. భారతీయుల్ని ఇరాన్ నుంచి క్షేమంగా తీసుకురావడంలో పెజెష్కియాన్ అందిస్తున్న నిరంతర సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. వాణిజ్యం, ఆర్థిక సహకారం, శాస్త్ర-సాంకేతిక రంగాలు, ప్రజల మధ్య సంబంధాల విషయంలో ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేసుకునేలా పనిచేసేందుకు కట్టుబాటును ఇరువురు నేతలు పునరుద్ఘాటించారు. తరచూ ఒకరితో ఒకరు మాట్లాడుకోవాలని నిర్ణయించుకున్నారు.

# ఉగ్ర మూకలకు వణుకు పుట్టించడంలో 'ఆపరేషన్ సిందూర్' సక్సెస్: రాజ్‌నాథ్

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జూన్ 23)



ఉగ్రవాదులకు వణుకు పుట్టించడంలో ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పహల్గాం ఉగ్ర దాడులకు ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసిన విషయం తెలిసిందే. సోమవారం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన -మిగతా 2లో

## మొదటిపేజీ తరువాయి

# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు...

వర్తింపజేస్తామని ప్రకటించారు. రైతులకు 90 శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు అందజేస్తున్నామని తెలిపారు.

**శాంతిభద్రతలు, అభివృద్ధి పనులు :** రాయలసీమలో ముఠా తగాదాలను పూర్తిగా అరికట్టామని, గంజాయి సాగును సమూలంగా నిర్మూలించామని చంద్రబాబు స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అమరావతి నిర్మాణ పనులను తిరిగి పట్టాలెక్కించామని, మూడేళ్లలో పూర్తి చేసి ప్రధాని మోదీని ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తామని అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు కేటాయించారని, విశాఖ రైల్వే జోన్ పనులు కూడా పురోగతిలో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్నామని, ఇప్పటివరకు 31 పారిశ్రామిక పాలసీలను తీసుకొచ్చామని పేర్కొన్నారు.

**స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 మా లక్ష్యం :** స్వర్ణాంధ్ర–2047 లక్ష్య సాధనే ధ్యేయంగా పనిచేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర తలసరి ఆదాయం రూ.2.6 లక్షలుగా ఉందని, 2047 నాటికి దీనిని రూ.55 లక్షలకు పెంచడమే లక్ష్యమని నిర్దేశించారు. రాష్ట్ర జీఎస్‌డీపీ పెరిగితే నిరంతరాయంగా రెవెన్యూ వృద్ధి చెందుతుందని, 2029 నాటికి తలసరి ఆదాయం, జీఎస్‌డీపీ గణనీయంగా పెరగాలని ఆకాంక్షించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి, ఈ లక్ష్య సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పీ–4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని కోరారు. తెలివితేటలను ఆచరణలో పెట్టినప్పుడే అద్భుతాలు ఆవిష్కృతమవుతాయని స్పష్టం చేశారు.

# కేంద్రం నుంచి రావాల్సిన నిధులను సాధిస్తాం: పురందేశ్వరి

క్యాలెండర్ విడుదల చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వంపై పురందేశ్వరి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. “గత ఐదేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. విధ్వంసకర పాలనతో రాష్ట్రాన్ని రూ.13 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారు” అని ఆమె ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై త్వరలోనే శ్వేతపత్రం విడుదల చేసి వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతామని వెల్లడించారు. శాంతిభద్రతల పరిరక్షణకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, గత పాలనలో పెరిగిపోయిన గంజాయి, డ్రగ్స్, భూకబ్జాలు, మహిళలపై దాడులు వంటి అరాచకాలకు అడ్డుకట్ట వేస్తామని స్పష్టం చేశారు. ఇసుక, మద్యం, గనుల పేరుతో జరిగిన దోపిడీకి చరమగీతం పాడతామన్నారు. పోలవరం డయాఫ్రం వాల్ దెబ్బతినడానికి గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. వాలంటీర్ వ్యవస్థను పార్టీ కార్యక్రమాలకు వాడుకున్నారని ఆరోపించారు.

అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పురందేశ్వరి సూచించారు. “ఎన్డీయే ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడదు. కానీ, తప్పు చేసిన అధికారులు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరు, వారు మూల్యం చెల్లించుకోక తప్పదు” అని హెచ్చరించారు. అమరావతి శాసన రాజధానిగా కొనసాగుతుందని, అదే సమయంలో కర్నూలు, విశాఖపట్నం ప్రాంతాలను ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ఎన్డీయే ప్రభుత్వం పనిచేస్తుందని పురందేశ్వరి పునరుద్ఘాటించారు.

# తాట తీస్తాం, భూస్థాపితం చేస్తాం వంటి మాటలతో విలువ తగ్గించుకోవద్దు

ఎస్పీయే స్వయంగా చెప్పారని, అయితే ఆ తర్వాత మాట మార్చడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయనేది స్పష్టంగా తెలుస్తోందని బొత్స ఆరోపించారు. “ప్రమాదానికి కారణమైన వారిని పిలిచి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపించిన అధికారులు, మళ్లీ ఎందుకు మాట మార్చారు? చంద్రబాబు తత్వం చూశాక రాజకీయాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు” అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నేత పర్యటనకు అనుమతి ఇచ్చినప్పుడు రోప్ పార్టీ ఏమైందని, పోలీసు వ్యవస్థ ఎక్కడుందని ఆయన ప్రశ్నించారు. కేవలం కక్ష సాధింపు, దుర్మార్గమైన ఆలోచనలతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.యోగా దినోత్సవం పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి వ్యక్తిగత ప్రచారం చేసుకోవడం ఎంతవరకు సమంజసమని బొత్స నిలదీశారు. “పీ4 అంటే కేవలం పబ్లిసిటీ మాత్రమేనా? యోగా డే కోసం చేసిన ఖర్చుతో విశాఖకు ఏం మేలు జరిగిందో చెప్పగలరా?” అని ప్రశ్నించారు. యోగా దినోత్సవం వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే జగన్ కారు ప్రమాదాన్ని తెరపైకి తెచ్చారని ఆయన దుయ్యబట్టారు. యోగాంధ్ర గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కూడా ఒక బోగస్ అని, లెక్కల్లో తేడాలున్నాయని ఆయన ఆరోపించారు. యువత చేస్తున్న ఆందోళనలపై లాఠీఛార్జ్ చేయడం దుర్మార్గమని, ఇచ్చిన హామీలను మెడలు వంచైనా అమలు చేయిస్తామని బొత్స స్పష్టం చేశారు. “తాట తీస్తాం, భూస్థాపితం చేస్తాం వంటి మాటలతో విలువ తగ్గించుకోవద్దని సూచిస్తున్నాను. ప్రజానాయకుడు బయటకు వచ్చినప్పుడు ప్రజలు స్వచ్ఛందంగా వస్తే బందోబస్తు ఏర్పాటు చేయడం పోలీసుల బాధ్యత కాదా?” అని ఆయన అన్నారు. గాయపడిన వ్యక్తిని ప్రైవేటు వాహనంలో ఆసుపత్రికి తరలించకుండా ఎస్పై అడ్డుకున్నది వాస్తవం కాదా అని కూడా ప్రశ్నించారు. షర్మిల కేవలం తన ఉనికిని చాటుకునేందుకే కూటమి నేతలు జగన్‌పై ఎప్పుడు మాట్లాడతారా అని ఎదురు చూస్తుంటారని వ్యాఖ్యానించారు.

# కూటమి అధికారంలోకి రాకపోయి ఉంటే...

ఉంటుందా అనే సందేహం కలిగింది. ఒకవేళ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకపోయి ఉంటే రాష్ట్ర పరిస్థితి ఏమై ఉండేదో ఊహించడానికే భయంగా ఉంది. మాతో పాటు మా కుటుంబ సభ్యులను కూడా తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు” అని పవన్ కల్యాణ్ అన్నారు.ప్రజలకు సుపరిపాలన అందించాలనే ఏకైక లక్ష్యంతో తామందరం కూటమిగా ఏర్పడి ముందుకు వచ్చామని ఆయన స్పష్టం చేశారు. తమ పోరాటాన్ని ప్రజలు గుర్తించి, ఎన్నికల్లో అఖండ మెజారిటీతో ఆశీర్వదించారని తెలిపారు. ప్రధాని మోదీ రాష్ట్రానికి అన్ని విధాలా అండగా నిలుస్తున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పకూలిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని పవన్ కొనియాడారు. “ఈ ఏడాది కాలంలోనే రాష్ట్రానికి రూ.4 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించగలిగాం. గత వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించింది. మేము గ్రామపంచాయతీలకు కేటాయించే నిధులను గణనీయంగా పెంచాం. ‘పల్లెపండగ’ కార్యక్రమం ద్వారా గ్రామీణ రహదారుల అభివృద్ధికి బాటలు వేశాం” అని ఆయన వివరించారు.అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ నేతలు సాగించిన అరాచకాలను, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఇంకా కొనసాగిస్తున్నారని పవన్ మండిపడ్డారు. “గొంతులు కోస్తామంటూ బెదిరింపులకు పాల్పడితే, తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదు. వైసీపీకి కనీసం ప్రతిపక్షానికి అవసరమైన సంఖ్యా బలం కూడా లేదు. అయినా వారి వైఖరిలో ఎలాంటి మార్పు రావడం లేదు” అని ఆయన విమర్శించారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని స్పష్టం చేశారు. “మేము చట్టానికి లోబడి వ్యవహరించాలి కాబట్టి సంయమనంతో ఉంటున్నాం. ఎన్నో అవమానాలు, దెబ్బలు తిని ఈ స్థాయికి చేరుకున్నాం. ఎవరైనా పిచ్చివేషాలు వేసి, ప్రజల్లో భయాందోళనలు సృష్టించాలని చూస్తే ఉపేక్షించేది లేదు. అలాంటి వారిని తొక్కి నారతీస్తాం” అని పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు.

# ‘రహస్య’ చేతుల్లో.. ఖమేనీ భద్రత

“ ఇటువంటి పరిస్థితుల్లో శత్రువులకు ఎలాంటి అవకాశం లేకుండా ఉంచేందుకు.. ఎవరికీ తెలియని విభాగం ఆయన భద్రత బాధ్యతలు నిర్వహిస్తోంది. ఈ రహస్య యూనిట్ 24 గంటలూ విధుల్లో ఉంది” అని సంబంధిత వర్గాలు వెల్లడించినట్లు పేర్కొంది.

సాధారణ పరిస్థితుల్లో ఖమేనీ.. సెంట్రల్ టెహ్రాన్‌లోని ‘బీత్ రహ్బారి’గా పిలిచే అత్యంత సురక్షితమైన నివాసంలో ఉంటారు. అక్కడి నుంచే విధులు నిర్వహిస్తారు. ప్రత్యేక సందర్భాల్లో తప్ప.. చాలా అరుదుగా బయటకు వస్తారు. ఇటీవల ఇజ్రాయెల్ ఖమేనీ నివాసంతోపాటు ఇరాన్ అధ్యక్ష కార్యాలయం ఉండే మోనిరియే ప్రాంతంలో వైమానిక దాడులు జరిపింది. అదేవిధంగా ఆయా దాడుల్లో అనేక మంది సీనియర్ సైనికాధికారులు, అణుశాస్త్రవేత్తలను మట్టుబెట్టింది. ఖమేనీని హతమారిస్తేనే యుద్ధం ముగుస్తుందని నెతన్యాహు ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఈ పరిణామాలతో ఆయన్ను సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు తెలుస్తోంది. అమెరికా దాడుల అనంతరం భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు సమాచారం.ఎటువంటి సిగ్నళ్లకు అందకుండా ఉండటానికి ఖమేనీ ఉన్న ప్రదేశంలో ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్‌లను పూర్తిగా నిలిపివేసినట్లు ఇరాన్ మీడియా వర్గాలు వెల్లడించాయి. భారీ భద్రత మధ్య అత్యంత సురక్షితమైన బంకర్‌లో ఆయన ఆశ్రయం పొందుతున్నట్లు సమాచారం. అత్యంత సన్నిహితులైన ముగ్గురు వ్యక్తులు ప్రస్తుత పరిస్థితులు, టెహ్రాన్ ప్రతిదాడుల గురించి ఆయనతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఖమేనీ తన వారసులుగా ముగ్గురిని ఎంపిక చేసినట్లు న్యూయార్క్ టైమ్స్ ఓ కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. ఐఆర్‌జీసీలోని కీలక పదవులకు నియమించాల్సిన కమాండర్ల పేర్లను కూడా ప్రకటించినట్లు పేర్కొంది.

# ఉగ్ర మూకలకు వణుకు పుట్టించడంలో ‘ఆపరేషన్ సిందూర్’ సక్సెస్: రాజ్‌నాథ్

ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్‌నాథ్.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తన రెండో ఏడాది పదవీకాలం (ఆగస్టు 2023– జులై 2024)లో చేసిన 51 ప్రసంగాల కలెక్షన్‌తో రూపొందించిన పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైన్యం చేపట్టిన ఆపరేషన్ అన్ని లక్ష్యాలనూ సాధించిందన్నారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండవ సంవత్సరం పదవీ కాలంలో చేసిన 51 ప్రసంగాలతో కూడిన కలెక్షన్‌ను రాజ్‌నాథ్ సింగ్ సోమవారం ఆవిష్కరించారు. ఇది వికసిత్ భారత్ దార్శనికతకు ఓ కర్మగ్రంథంగా మారుతుందని పేర్కొన్నారు. వింగ్స్ టు అవర్ హోప్స్ వాల్యూమ్– 2 అనే ఈ గ్రంథం 2047 నాటికి వికసిత్ భారత్‌ను నిర్మించాలనే లక్ష్యాన్ని సాధించేందుకు ఓ మార్గనిర్దేశకత్వాన్ని అందిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, ఎల్.మురుగన్ తదితరులు పాల్గొన్నారు.

# యువత పోరుకు యువత

### రెడ్ బుక్ పై ఉన్న శ్రద్ధ హామీల అమలులో లేదా?
### కూటమి ప్రభుత్వం పై గళం విప్పిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్
### వాహనాలలో భారీగా తరలి వచ్చిన వైసీపీ యువత





**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జూన్ 23)** నిర్యుదోగా భృతి ఎప్పుడు ఇస్తావో చెప్పు అంటూ చంద్రబాబు అంటూ నినాదాలు ప్లకార్డ్ లలో మండలం లోని దేవరాజు గట్టు జంక్షన్ లో వై పాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం దేవరాజు గట్టు జంక్షన్ లో యువత పోరులో నిర్వహించి అనంతరం జిల్లా కేంద్రం కు 30 వాహనాలలో భారీగా యువత తరలి వెళ్ళినారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మ్యానిఫెస్టోలో లో చెప్పిన నిర్యుదోగ యూతకు నెలకు 3000 రూ ఇస్తాను అన్ని చెప్పి అబద్ధపు హామీలు ఇచ్చి అమలు చేయకుండా చేయడం మోసం చేస్తున్నారు అన్ని గళం విప్పారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు శివ క్రిష్ణారెడ్డి. మండల ఉప అధ్యక్షుడు తొకల ఆవులయ్యా యాదవ్ మండల యువ నాయకులు ఏరువా సేనారెడ్డి. మండల యూత్ అధ్యక్షుడు దుగ్గెం దినేష్. సోషల్ మీడియా కన్వీనర్ శొంఠి నాగార్జున రెడ్డి. రాఘవ రెడ్డి శివారెడ్డి, అన్ని మండలాల నాయకులు యువత పాల్గొన్నారు.

# గ్రామ సర్వేయర్ ట్రాన్స్ఫర్ ఆపండి





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 23)**

జీవో నెం.5 రేషనలైజేషన్ ద్వారా 4000 గ్రామ సర్వేయర్‌లు ఖాళీ అవుతున్నారు. వారి పోజిషన్ ఏంటీ అని వివరాలు తెలపాలని, గ్రామ సర్వేయర్ యొక్క ప్రమోషన్ చానల్ తెలియ చేయాలని కందుకూరు డివిజన్ గ్రామ సర్వేయర్లు కోరారు. అదేవిధంగా రీసర్వే టైం పిరియడ్ టైం పెంచాలి. గ్రామ సర్వేయర్ మీద పని భారం తగ్గించాలని కోరుతూ కందుకూరు సబ్ కలెక్టర్ వారికి కందుకూరు డివిజన్ గ్రామ సర్వేయర్లు వినతి పత్రం అందజేశారు.

# మందుబాబులకు జరిమానా

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 23)**

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఉత్తర్వుల మేరకు విజిబుల్ పోలీసింగ్ , వాహన తనిఖీలలో భాగంగా ఒంగోలు ట్రాఫిక్ పోలీసు వారు చెక్ చేస్తుండగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిలో 22 మందిని సోమవారం కోర్టు వారి వద్ద హాజరు పరచగా 22 మంది వాహనదారులకు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున 22 మంది వాహనదారులకు రూ.2,20,000 జరిమానా విధించారని ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడపరాదని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, వాహనాలను అతి వేగంగా నడపరాదని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని మరియు వాహనదారులందరూ ఎంవీ యాక్ట్ రూల్స్ పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.

# కందుకూరులో రెండు కొత్త ఆర్టీసీ బస్సులు ప్రారంభం

## 21 ఏళ్ల తర్వాత అమ్మవారిపాలెంకు తిరిగి బస్సు సేవలు
## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 23)**

కందుకూరు ప్రజలకు రవాణా సౌకర్యాలను మరింతగా మెరుగుపరిచే ఉద్దేశంతో రెండు కొత్త ఆర్టీసీ బస్సు సర్వీసులను సోమవారం కందుకూరు ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ 2004 లో ఆర్టీసీ బస్సు సేవలు నిలిచిన తర్వాత ప్రజలు ప్రయాణానికి ఆటోలను మాత్రమే ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది పలు గ్రామాల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగించిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల అవసరాలు, కష్టాలు గమనించి మళ్లీ అమ్మవారిపాలెం బస్సు సేవలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, ఈ కొత్త సర్వీసుల ద్వారా విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు, రైతులు బస్సు ప్రయాణం వారి రాకపోకలకు ఎంతో ఉపయోగపడుతుందని, ఈ బస్సు సౌకర్యం ముఖ్యంగా అమ్మవారిపాలెం, అడవిరాజుపాలెం గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే గారు తెలిపారు.

**ప్రారంభించిన బస్సు మార్గాలు ఇలా ఉన్నాయి:** కందుకూరు –గుడ్లూరు –అడవిరాజుపాలెం – అమ్మవారిపాలెం – పెద్దారం చింతలపల్లి – కావలి, కందుకూరు – కావలి – నెల్లూరు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ఆర్టీసీ డిపో మేనేజర్, ఆర్టీసీ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఆర్ శ్రీనివాసులు, పార్టీ నాయకులు దామా మల్లేశ్వరరావు, జనిగర్ల నాగరాజు, పిడికిటి వెంకటేశ్వర్లు, చదలవాడ కొండయ్య, కూనం నరేంద్ర, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఉన్నం వీరాస్వామి, గోచిపాతల మోషే, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, రెబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివాసరావు, మహర్షి శ్రీను, మంచిరాజు మురళీమోహన్, పొడపాటి మహేష్, అత్తంటి శ్రీహరి నాయుడు, మేడ మల్లికార్జున, మేకల మాల్యాద్రి, మద్దసాని కృష్ణ, సవిడిబోయిన కృష్ణ, ముప్పవరపు వేణు, కొత్తూరి సుధాకర్, గుర్రం అల్లూరయ్యా , జియావుద్దీన్, గుమ్మ శివ ముప్పవరపు వేణు, తెలుగు ట్రేడ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.










## ఒంగోలులో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ 2.0 ప్రాజెక్ట్ లైన్ కలెక్షన్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 23)

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఒంగోలు నగరంలోని కర్నూల్ రోడ్‌లో ఉన్న షోరూమ్‌లో తమ కొత్త 2.0 ప్రాజెక్ట్ లైన్ కలెక్షన్‌ను ప్రారంభించింది. ఈ ప్రారంభ కార్యక్రమంలో ప్రముఖ మోడల్స్‌తో పాటు స్టోర్ హెడ్ షామిల్ పాల్గొని, ఆభరణాలను ప్రదర్శించారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా, బ్రాండ్ ప్రాజెక్ట్ పర్‌ఫెక్షన్, (తరువాయి 4లో...)


షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం

# బాగా చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి

- బాగా చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి
- విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి
- తల్లులను గౌరవించాలి
- ఇల్లు దాటే ముందు వారి ఆశీర్వాదం తీసుకోవాలి
- మనల్ని రక్షించే సైనికులకు గౌరవంగా సెల్యూట్ కొట్టాల్సిన బాధ్యత మనపై ఉంది
- ఇంకొల్లులో డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్‌ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి లోకేష్
- నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో
- సైనిక్ స్కూల్‌ను ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 23)

బాగా చదువుకున్నవారు రాజకీయాల్లోకి రావాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా ఇంకొల్లు గంగవరం రోడ్డులో మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నూతనంగా నెలకొల్పిన డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్ ను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా సైనిక్ స్కూల్ ప్రధాన భవనంతో పాటు కంప్యూటర్, సైన్స్ ల్యాబ్, బాలబాలికల వసతి సముదాయం, క్యాంటీన్, మెస్ భవనాలను డీవీఆర్ సైనిక్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్‌తో కలిసి మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన దగ్గుబాటి చెంచురామయ్య, దగ్గుబాటి నీలమోహన్ విగ్రహాలను మంత్రి ఆవిష్కరించారు.

**గురువులను దేవుడితో సమానంగా గౌరవించాలి**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ గురుబ్రహ్మ, గురువిష్ణు, గురుదేవో, మహేశ్వరహ అంటారు. పుట్టిన దగ్గర నుంచి చనిపోయే వరకు మన జీవితంలో గురువులు కీలకపాత్ర వహిస్తారు. నేను పదో తరగతి వరకు భారతీయ విద్యాభవన్ లో చదివాను. ఆనాడు ఉన్న మా ఉపాధ్యాయులు కానివ్వండి, ఇంటర్ లిటిల్ ఫ్లవర్ లో చదివినప్పుడు ఆనాడు ఉన్న అధ్యాపకులు కానివ్వండి.. మా గురువుగా ఉన్న ప్రొఫెసర్ రాజ్ రెడ్డి గారు కానివ్వండి..ఇప్పుడు కూడా నా జీవిత ప్రయాణంలో ఎంతోమంది గురువులు నాకు సలహాలు, సూచనలు ఇస్తుంటారు. అందుకే గురువులను దేవుడితో సమానంగా గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉంటుందన్నారు.



**మనం అందరం తల్లులను గౌరవించాలి...**

ఇల్లు దాటే ముందు వారి ఆశీర్వాదం తీసుకోవాలి. మన జీవితంలో అన్ కండిషనల్‌గా మనల్ని ప్రేమించేది మన తల్లి. ఈ రోజు పెద్దలు డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు సుందర్ పిచాయ్ గురించి చెప్పారు. నేను నిజంగానే ఆశ్చర్యపోయా. సుందర్ పిచాయ్ కోసం ఆయన తల్లి ఎన్నో త్యాగాలు చేశారు. తల్లుల త్యాగల వల్ల మనం చదువుకోగలుగుతున్నాం. తల్లుల త్యాగాల వల్ల మనం ఈ రోజు ఈ స్థాయికి వస్తున్నాం. అందుకే మనం తల్లులను గౌరవించాలి. ఇల్లు దాటే ముందు తప్పనిసరిగా తల్లి ఆశీర్వాదం తీసుకుని బయలుదేరాలని ఇక్కడ ఉన్న పిల్లలను కోరుతున్నామన్నారు.

**పేదరికం నుంచి బయటకు రావాలంటే అద్భుతమైన విద్యను అందించాలి**

ఈ రోజు నాకు చాలా ఆనందంగా ఉంది. మాజీ మంత్రి డాక్టర్ వెంకటేశ్వరరావు నాయకత్వంలో ఈ సైనిక్ స్కూల్‌ను ఏర్పాటు చేసి మారుమూల ప్రాంతానికి ఏకంగా ఒక సైనిక్ స్కూల్‌ను తీసుకురావడం జరిగింది. నేను బలంగా నమ్మేది పేదరికం నుంచి బయటకు రావాలంటే అద్భుతమైన విద్యను అందించాల్సిన అవసరం ఉంది. విద్య వల్లే మన జీవితాల్లో అద్భుతమైన మార్పులు వస్తాయి. ఆనాడు విజనరీ వ్యక్తి దగ్గుబాటి వెంకటేశ్వరరావు తండ్రి దగ్గుబాటి చెంచురామయ్య విద్య శక్తి ఏంటో తెలుసుకుని 1980ల్లోనే అద్భుతమైన విద్యాసంస్థలను ఏర్పాటుచేశారు. ఇంటర్, డిగ్రీ, పీజీ కాలేజీలను ఏర్పాటు చేసి నిరుపేద కుటుంబాల పిల్లలకు ఆనాడు నాణ్యమైన విద్యను అందించారన్నారు.

ఈ రోజు ఆయన వారసత్వాన్ని కొనసాగించేందుకు మా పెదనాన్న దగ్గుబాటి వెంకటేశ్వరరావు, పెద్దమ్మ దగ్గుబాటి పురందేశ్వరి, తమ్ముడు హితేష్, చెల్లి నివేదిత పేరిట అద్భుతమైన స్కూల్స్‌ను ఏర్పాటు చేశారు. కేజీ నుంచి పీజీ వరకు అద్భుతమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ కుటుంబం ఈ రోజు పనిచేస్తోందన్నారు. ఏ ఏడాది నుంచి సైనిక్ స్కూల్‌ను ఏర్పాటు చేశారు. (తరువాయి 4లో...)






# నిరుద్యోగ భృతి ఎక్కడ

## యువతను మోసం చేసిన చంద్రబాబు

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తి
బాధ్యతగల ప్రతిపక్షంగా ప్రజల పక్షాన వైసిపి పోరాటం ఆగదు
యువత పోరు కార్యక్రమంలో వైసీపీ నేతలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 23)



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన నేటికీ నిరుద్యోగ భృతి అమలు చేయలేదని వైసిపి నాయకులు ధ్వజమెత్తారు. వైసిపి యువత పోరు కార్యక్రమంలో భాగంగా ఒంగోలులోని అంబేద్కర్ భవన్ నుండి కలెక్టరేట్ వరకు వైసీపీ శ్రేణులు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా అన్నా క్యాంటీన్ ఎదురు భారీ కేట్లు పెట్టి పోలీసులు అడ్డుకున్నారు, కొంతమందిని మాత్రమే కలెక్టరేట్ వరకు వెళ్లడానికి పర్మిషన్ ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, ఒంగోలు నియోజక వర్గం వైసిపి ఇన్చార్జ్ చుండూరి రవిబాబు, మార్కాపురం నియోజకవర్గం ఇంచార్జ్ అన్నా వెంకట రాంబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బాధ్యతలు వచ్చి యువతను దగా చేసిందన్నారు. (తరువాయి 4లో...)

# బాబూ షూరిటీ మోసం గ్యారంటీ

ఫీజు రియంబర్ సిమెంట్ పేరుచెప్పి
విద్యార్థులను వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు
యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

4



# బాగా చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి

**నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో సైనిక్ స్కూల్‌ను ఏర్పాటుచేయడం ఆనందంగా ఉంది**

పెదనాన్న అధికారంలో ఉన్నా, లేకపోయినా అహర్నిశలు ప్రజల కోసం పనిచేయాలన్న మంచి ఆలోచనతో నేడు సైనిక్ స్కూల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో ఆయన ఎంపీగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రజలకు సేవలందించారు. ఈనాడు పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో సైనిక్ స్కూల్ ను ఏర్పాటుచేయడం నాకు చాలా ఆనందంగా ఉంది. ఇప్పుడు మూడో తరం కూడా వచ్చింది. ఆ మూడో తరం పేరే హితేష్. తాత, తండ్రి ఆలోచనలను ముందుకు తీసుకెళ్తున్నారు. నాణ్యమైన విద్య నిరుపేద విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో హితేష్ పనిచేస్తుండటం చాలా ఆనందంగా ఉంది. మీకు అండగా నిలబడతాం. ప్రభుత్వ పరంగా సహకరిస్తాం. ఈ పవిత్రమైన కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నాం.

**మనల్ని రక్షించే సైనికులకు గౌరవంగా సెల్యూట్ కొట్టాల్సిన బాధ్యత మనపై ఉంది**

సైనిక్ స్కూల్ గురించి మాట్లాడినప్పుడు నాకు గుర్తుకువచ్చేది పహల్గాం ఉగ్రదాది ఘటన. శత్రువులను ప్రధాని మోదీ ధీటుగా ఎదుర్కొన్నారు. వారికి సరైన గుణపాఠం చెప్పారు. మన సైనికులు మనకోసం నిలబడుతున్నారు. మనకోసం పోరాడుతూ జవాన్ మురళీనాయక్ చనిపోయారు. మురళీ నాయక్ తల్లిదండ్రులను నేను పరామర్శించాను. ఆ కుటుంబానికి ఆయన ఒక్కరే బిడ్డ. ఆర్మీలోకి వద్దని తల్లిదండ్రులు చెప్పినా దేశానికి సేవ చేస్తానని వెళ్లాడు. ఒకవేళ చనిపోతే దేశం మొత్తం కుటుంబానికి అండగా నిలుస్తుందని చెప్పిన వ్యక్తి మురళీ నాయక్. సైనికుల త్యాగాల వల్లే నేడు మనం సురక్షితంగా ఉండగలుగుతున్నాం. ఇలాంటి అద్భుతమైన సైనికులను అందించేందుకే సైనిక్ స్కూల్‌ను ఏర్పాటు చేశారు. మన ప్రాంతాల నుంచి వెళ్లిన సైనికులు తిరిగివచ్చినప్పుడు వారిని జచాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. సైనికులకు గౌరవంగా సెల్యూట్ కొట్టాల్సిన బాధ్యత మనపై ఉంది. ఇది మరువకూడదు.

**విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి :** ఇక్కడ పిల్లలను చూస్తుంటే దేవాన్ష్ గుర్తుకు వస్తున్నాడు. దేవుడు మనకు పరీక్షలు పెడతాడు. ఆ పరీక్షలు జయించే శక్తి కూడా ఇస్తాడు. ఒక్క ఎగ్జాంలో ఫెయిల్ అయితే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మనం భయపడాల్సిన అవసరం లేదు.

జీవిత ప్రయాణంలో మనం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటాం. మనందరం రోడ్ లెస్ ట్రావెల్ ఎంచుకోవాలి. కష్టమైన మార్గమైనా ఎంచుకోవాలి. 40 ఏళ్లుగా గెలవని మంగళగిరిని ఎంచుకుని నేను పోటీచేశా. మొదటిసారి ఓడిపోయాను. రెండోసారి కసితో పనిచేసి రాష్ట్రంలో మూడో అత్యధిక మెజార్టీతో విజయం సాధించాను. నన్ను ఎంతో ఎగతాళి చేశారు. గెలుపే లక్ష్యంగా పెట్టుకుని పనిచేశా. పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి.

**బాగా చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి**

రెండో సాహసోపేత నిర్ణయం విద్యాశాఖ తీసుకోవడం. చాలామంది వద్దన్నారు. ఛాలెంజ్‌లు అంటే నాకు చాలా ఇష్టం. ఆ ఛాలెంజ్‌లు స్వీకరిస్తా. ఏపీలో ప్రభుత్వ విద్య ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని చెప్పడం జరిగింది. విద్యాశాఖలో సంస్కరణలు తీసుకువచ్చాం. దేశం మొత్తం రాష్ట్రం వైపు చూసేలా విద్యావ్యవస్థను తీర్చిదిద్దే బాధ్యత మన ప్రభుత్వం తీసుకుంటుంది. పిల్లలు ఛాలెంజ్ లను నవ్వుతూ స్వీకరించాలి. విశాఖలో జరిగిన ప్రపంచ యోగా దినోత్సవంలో 3 లక్షల మందికి పైగా యోగసనాలు వేసి గిన్నీస్ రికార్డ్ సాధించాం. ఇందుకు మంత్రుల సంఘం ఛాలెంజ్‌గా తీసుకుని పనిచేశాం. యువతకు ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. అనేక పెట్టుబడులు తీసుకువస్తున్నాం. బాగా చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి. దేశంలో మార్పు కోసం కష్టపడాలి. రాజకీయల ద్వారా ఆ మార్పు తీసుకురావాలి. బాగా చదవండి. జీవితంలో సెటిల్ అయి దేశానికి సేవ చేసేందుకు తిరిగి రాజకీయాల్లోకి రావాలని కోరుతున్నానన్నారు.

**నేను రెండు సవాళ్లు స్వీకరించాను :** విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "పరీక్షల్లో విఫలమైతే ఆత్మహత్యలు చేసుకోవద్దు. జీవితంలో ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి. కష్టమైన మార్గాన్నే ఎంచుకోవాలి. నేను రెండు సవాళ్లు స్వీకరించాను. మొదటిది 40 ఏళ్లుగా గెలవని మంగళగిరిలో పోటీచేసి తొలిసారి ఓడినా, రెండోసారి కసితో పనిచేసి రాష్ట్రంలో మూడో అత్యధిక మెజారిటీతో గెలిచాను. నన్ను ఎంతో ఎగతాళి చేశారు. అయినా గెలుపే లక్ష్యంగా పనిచేశా. పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు" అన్నారు. విద్యాశాఖ బాధ్యతలు స్వీకరించడం రెండో సవాల్ అని వెల్లడించారు. ప్రభుత్వ విద్య ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని, రాష్ట్ర విద్యావ్యవస్థను దేశం మొత్తం చూసేలా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. విశాఖలో 3 లక్షల మందితో యోగాసనాలు వేయించి గిన్నిస్ రికార్డ్ సాధించామని గుర్తుచేశారు. యువతకు రాష్ట్రంలోనే ఉద్యోగావకాశాలు కల్పిస్తామని, అనేక పెట్టుబడులు తీసుకువస్తున్నామని తెలిపారు. "బాగా చదువుకుని, జీవితంలో స్థిరపడి, దేశంలో మార్పు తీసుకురావడానికి, సేవ చేయడానికి రాజకీయాల్లోకి రావాలి" అని యువతకు పిలుపునిచ్చారు.

అంతకుముందు కళాశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్, తదితరులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, బాపట్ల ఎమ్మెల్యే వి నరేంద్రవర్మ, చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య, బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళీ, బాపట్ల ఎస్పీ తుషార్ డూడీ, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ భృతి ఎక్కడ యువతను మోసం చేసిన చంద్రబాబు

అన్ని రంగాలలో టిడిపి ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ గా నిలిచింది అన్నారు. రైతులు, విద్యార్థులు, యువత, వ్యాపార వర్గాలు, ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు నాయుడు మోసం చేశారన్నారు. ఇచ్చిన హామీలను ఒకటి నెరవేర్చలేదన్నారు. నిరుద్యోగ భృతి కింద గత ఏడాది రాష్ట్రంలోని యువతకు కూటమి ప్రభుత్వం రూ. 7200 కోట్లు బకాయి పడ్డారన్నారు. ఈ ఏడాది మరో 7200 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం యువతకు బకాయి ఉన్నారన్నారు. అలాగే 4400 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్, 220 కోట్లు వసతి దీవెన బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం యువతకు విద్యార్థులకు అప్పుగా ఉందన్నారు. బాధ్యతగల ప్రతిపక్షంగా వైసిపి పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ భవన్ నుండి కలెక్టరేట్ వరకు భారీగా విద్యార్థులు, యువత, వైసీపీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రీవెన్స్ లో అర్జీ ఇవ్వటం జరిగింది.







# ఒంగోలులో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్




సిగ్నేచర్ వెయర్, ఫ్యామిలీ గిఫ్ట్ టుగెదర్ కలెక్షన్స్ వంటి విభాగాల్లో విభిన్నమైన డిజైన్లను పరిచయం చేసింది. మలబార్ గోల్డ్ బ్రాండ్ డిజైనర్ల ప్రకారం, ఈ కలెక్షన్‌లో నిశ్చితార్థ రింగులు, వివాహ బ్యాండ్లు, హారాలు , ఇతర ప్రత్యేక డిజైన్ల ఆభరణాలు ఉన్నాయి. ఈ కొత్త లాంచ్‌లో భాగంగా షోరూమ్‌లో 28 అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలు పొందిన ఉత్పత్తులు ప్రదర్శించబడ్డాయి. ఒంగోలు ప్రాంతానికి చెందిన ప్రముఖ కస్టమర్లు ఈ కొత్త కలెక్షన్‌పై ప్రగాఢ ఆసక్తి వ్యక్తం చేశారు. ప్రత్యేక ఆఫర్లు కూడా ప్రకటించబడ్డాయి: డైమండ్ ఆభరణాలు కొనుగోలు చేసే కస్టమర్లకు డైమండ్ విలువపై 30% రాయితీ, అలాగే మెకింగ్ ఛార్జీలపై 100% డిస్కౌంట్ లభిస్తుంది.

# బాబూ షూరిటీ మోసం గ్యారంటీ




**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జూన్ 23)**

బాబు షూరిటీ జాబ్ గ్యారంటీ అని మోసపూరితమైన మాటలు చెప్పి ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పటికీ అమలు కాకపోవడం నమ్మిన విద్యార్థులను మోసం చేసి వెన్నుపోటు పొడవడం చంద్రబాబుకు దక్కుతుందని ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు యువత పోరు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం యువత పోరు కార్యక్రమానికి ఒంగోలుకు భారీ వాహనాలతో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో బయలుదేరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారాన్ని చేజిక్కించుకోని రైతాంగాన్ని నట్టేట ముంచడమే కాకుండా వైద్య విద్య వ్యవస్థలను కూడా ఈ కూటమి ప్రభుత్వం గాలికి వదిలేశారని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి తనకున్న పచ్చ మీడియా అండతో పిచ్చి రాతలు రాయిస్తు ప్రజలను మోసం చెస్తున్నాడని చంద్రశేఖర్ ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫీజు రీయింబర్స్మెంట్, నిరుద్యోగ భృతి ఇస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చని కారణంగా వైఎస్ఆర్సీపీ కేంద్ర పార్టీ కార్యాలయం ఆదేశాల మేరకు యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఒంగోలులో జరిగిన యువత పోరు కార్యక్రమానికి యర్రగొండపాలెం నియోజకవర్గం నుంచి యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నిరుద్యోగ యువతకు నిరుధ్యోగ భృతి నెలకు రూ.3 వేలు వెంటనే ఇవ్వాలంటూ వైసీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో ఒంగోలులో యువత పోరు ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌తో పాటు యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ యువజన విభాగం యువకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కోవిడ్ పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ జీతాలు ఇవ్వాలి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 23)**

ఒంగోలు నగర పాలక సంస్థలో పనిచేస్తున్న కోవిడ్ పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలి ఆప్కాస్ కార్మికులకు తల్లికి వందనం. సంక్షేమ పథకాలు మున్సిపల్ కార్మికులకు వెంటనే అమలు చేయాలని ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు నగర కార్యదర్శి.. టి మహేష్ మున్సిపల్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పరిసరాలు పరిశుభ్రం చేస్తూ పర్యావరణాన్ని కాపాడుతున్న. మున్సిపల్ కార్మికులకు ఆదాయ పరిమితితో సంబంధం లేకుండా తల్లికి వందనం.. సంక్షేమ పథకాలు అమలు చేయాలని. మున్సిపల్ కార్మికులు. గత 17 రోజులు సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలని గత ఎనిమిది సంవత్సరాల నుండి 2014లో టిడిపి ప్రభుత్వంలో ఔట్సోర్సింగ్ ద్వారా కొంతమంది కార్మికులను తీసుకొని. ఇప్పటివరకు. గత పది సంవత్సరాల నుండి జీతాలు పెంచకుండా సాలించాలని జీతాలతో ఒంగోలు నగరపాలక సంస్థలో పనిచేస్తుంటే. అప్పట్లో వైయస్సార్ పార్టీ ప్రభుత్వం సుమారు 50 మందిని ఆప్కాస్లకు తీసుకోకుండా ఏజెన్సీ ద్వారానే కొనసాగిస్తుంది ఆప్కాసులోకి తీసుకోవాలని ఎమ్మెల్యేకి ఉన్నతాధికారులకు అనేక మంది అధికారులకు విన్నవించిన నేటికీ ఆప్కాసులోకి తీసుకోకుండా టిడిపి కార్యకర్తలను ఆప్కాస్ లో చేర్చి ఎందుకు. ప్రయత్నాలు జరుగుతున్నాయి. కడుపు కొట్టి వాళ్ల కార్యకర్తలను ఆప్కార్సులు చేసేందుకు ప్రయత్నం జరుగుతుంది. తక్షణమే సీనియార్టీ ప్రకారం..కోవిడ్ పారిశుధ్య కార్మికులను.. ఆప్కాస్లోకి తీసుకోవాలని.. పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనాలు. ఇవ్వాలని.. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం చేయకుంటే.. కార్మికుల ఆందోళన తీవ్రతరం చేస్తారని. వారు అన్నారు. ధర్నా అనంతరం.. మున్సిపల్ మేనేజర్ శ్రీహరికి.. వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర కార్యదర్శి తెల్ల విజయమ్మ, ఆర్ శ్రీనివాసరావు, బి బాబు, కే యాకోబు, సంతోషమ్మ, కే పద్మ, విజయ్, కే వంశీ, కే కృపాకర్ రావు,మస్తాన్. చిరంజీవి, అనిత, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రకాశం జిల్లా టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విస్తృత స్థాయి సమావేశం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 23)**

ప్రకాశం జిల్లా టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విస్తృత స్థాయి సమావేశము ఒంగోలు నగరంలోని అంజయ్య రోడ్డు నందుగల నూర్ భాషా కమ్యూనిటీ హాలు నందు జరిగింది. జిల్లా అధ్యక్షులు బడి తల నాగేశ్వరావు అధ్యక్షత వహించారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన జిల్లా టైలర్స్ సీనియర్ నాయకులు,మండల కమిటీలు సొసైటీ చీఫ్ ప్రమోటర్లు సొసైటీ సభ్యులు, మహిళా టైలర్స్ పాల్గొన్నారు. ప్రస్తుత కమిటీ వారు గత మూడు సంవత్సరములపైగా చేసిన కార్యక్రమాలు, అందరికీ వివరించారు. ఈ సమావేశానికి వచ్చిన అన్ని మండలాల వారు వారు తమ అభిప్రాయాలను తెలిపారు. రాబోయే రోజుల్లో టైలర్స్‌కు మేలు జరిగే విధంగా పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రస్తుత కమిటీ యొక్క అధ్యక్షుడు బడితల నాగేశ్వరరావు నివేదిక, ప్రధాన కార్యదర్శి సోమాసి శ్రీనివాసులు నివేదిక, కోశాధికారి షేక్ అబ్దుల్ సలాం నివేదికలు క్షుణ్ణంగా వివరించారు. ఈ సమావేశమునకు సీనియర్ నాయకులు దర్శి నుంచి కత్తి నాగేశ్వరావు, షేక్ మస్తాన్, రాష్ట్ర మహిళా నాయకురాలు సుజాత, ఎర్రగొండపాలెం నుంచి ఉపాధ్యక్షులు షేక్ మస్తాన్ , గిద్దలూరు నుంచి షేక్ ఖాజ, పొదిలి నుంచి షేక్ బికారి, తూర్పు గంగవరం నుంచి కోటేశ్వరావు ,ఒంగోలు నుంచి షేక్ శ్రీను బాషాకన్వీనర్, వల్లూరు వెంకటరావు ఉపాధ్యక్షులు, పటాన్ వలీ ఖాన్, జాయింట్ కోశాధికారి షేక్ మస్తాన్, జాయింట్ సెక్రెటరీ చందా సుధాకర్, ఆర్ నరసింహ రావు వీరేంద్ర,కోటయ్య ఒంగోలు నగర అధ్యక్షులు షేక్ సుభాని, సెక్రటరీ షేక్ కాసిం, కొమరోలు నుంచి కాలువ అంజలి, మరియు మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర సీనియర్ నాయకులు షేక్ నాగూర్ అధ్యక్షతన అందరి అభిప్రాయం మేరకు నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా అందరి ఆమోదముతో జరిగింది. ప్రకాశం జిల్లా టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షులుగా పోకూరి సుబ్రహ్మణ్యం, స్టైలో టైలర్స్ ఎర్రగొండపాలెం, ప్రధాన కార్యదర్శిగా షేక్ బికారి నవీన్ టైలర్స్ పొదిలి, కోశాధికారిగాషేక్ ఖాజా ఓకే టైలర్స్ గిద్దలూరు, మహిళా అధ్యక్షురాలుగా కాలువ అంజలి, కొమరోలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



# నిరుద్యోగులను దగా చేసిన కూటమి ప్రభుత్వం

## కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 23)

నిరుద్యోగులను కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా దగా చేసిందని ఒంగోలులో వైయస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో జరిగిన "యువత పోరు " కార్యక్రమంలో కనిగిరి వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ మాజీ సీఎం, పార్టీ అధినేత జగనన్న పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అధ్యక్షతన ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, రీజినల్ కో-ఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరావు , ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి పర్యవేక్షణలో ప్రకాశం జిల్లా యువత పోరు కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే మార్కాపురం ఇంచార్జి అన్నా రాంబాబుకి, యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్‌కి,ఒంగోలు ఇంచార్జి చుండూరి రవికి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవి రమణారెడ్డి కి,కటారి శంకర్‌కి,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శ్రీకాంత్‌కి,జిల్లా మహిళా అధ్యక్షులు దుంపా రమణమ్మకి, ప్రకాశం జిల్లా అన్ని నియోజకవర్గాల నుంచి విచ్చేసిన వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు, యువకులకు, వివిధ పదవులలో ఉన్న అందరికీ ధన్యవాదములు తెలిపారు. అనంతరం కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకపోవటాన్ని నిరసిస్తూ ప్రకాశం జిల్లా ఒంగోలు కేంద్రం లో "యువత పోరు " నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు..

అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చేంత వరకు నిరుద్యోగ భృతి కింద నెలకు రూ. 3వేలు ఇస్తామని ఎన్నికల సమయంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారు ప్రకటించారని గుర్తు చేశారు.యువత కోసం ఏటా 4 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని లేదంటే తమ కాలర్ పట్టుకొవాలని నారా లోకేష్ పలు సమావేశాల్లో చెప్పారన్నారు..

అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఒక్కరికీ కూడా నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, కొత్తగా ఉద్యోగ ప్రకటన లేదని కూటమి ప్రభుత్వపై ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ధ్వజమెత్తారు.సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చామని, ఎవరైనా ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెట్టాలని చూస్తే వారి నాలుక మడత పెడతామని సీఎం చంద్రబాబునాయుడు బెదిరింపులకు పాల్పడటం మంచి పద్దతి కాదన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం ప్రజలను మోసచేయటం కాదా అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు నెలకు రూ.3,000 ఇచ్చారా? 18 సంవత్సరాలు నిండిన మహిళకు రూ.1500, 50 సంవత్సరాలు దాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పెన్షన్ రూ.4,000, అన్నదాత సుకీభవ ద్వారా రైతులకు రూ.20,000 ఇచ్చారా అని కూటమి ప్రభుత్వాన్ని కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గట్టిగా ప్రశ్నించారు..కూటమి ప్రభుత్వం చెల్లు చీటీ పడే విధంగా రాబోయే మూడు సంవత్సరాలలో 2029 లో జగనన్నను 2.0 లో ముఖ్యమంత్రి గా చూడటం ఖాయమని, ప్రతి ఒక్కరికీ మంచి జరుగుతుందని కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు.

# అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలి








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 23)

అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలని ప్రభుత్వ ఉద్యోగి అని అంగన్వాడీల ఆధార మీద ఉన్న పదాన్ని తొలగించాలని ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దు చేయాలని ఆన్లైన్ వరకు ట్యాబ్లు ఇవ్వాలని, అలాగే ఐదేళ్ల లోపు పిల్లలందరూ అంగన్వాడీ కేంద్రాలలో ఉండేలాగా ప్రభుత్వం చట్టం చేయాలని వీటి మీద జిల్లా కలెక్టరేట్ దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా సుబ్బమ్మ అధ్యక్షతన జరిగింది ఈ ధర్నాలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ మాట్లాడుతూ అంగన్వాడీల మీద పని భారాన్ని తగ్గించాలని ఆన్లైన్ వరకు ట్యాబ్ ఇవ్వాలని కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు ఇచ్చినటువంటి హామీ ఏదైతే ఉందో నెరవేర్చాలని అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలని మినీ కార్యకర్తల జీవోను మెయిన్ గా మారుస్తూ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు కాలం సుబ్బారావు సిఐటియు ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి అంగన్వాడి యూనియన్ గౌరవాధ్యక్షులు రమేష్ అంగన్వాడీల న్యాయమైన సమస్యలు గత 42 రోజుల సమ్మెలో ఇప్పుడు ఉన్నటువంటి అధికారంలో ఉన్నటువంటి నాయకులందరూ మీ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కనీస వేతనం ఇవ్వండి సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలని అంగన్వాడీల సమస్యల మీద మాట్లాడటం జరిగింది అనంతరం ఈ సమావేశంలో వివిధ ప్రాజెక్టు కార్యదర్శి సుజాత ఎల్లమ్మ తిరుపతమ్మ ప్రాజెక్టు కార్యదర్శులు మాట్లాడటం జరిగింది అనంతరం డిఆర్ఓ గారికి అర్జీ ఇవ్వడమైనది జిల్లా పిడి అర్జీ తీసుకోమంటే నాకు సంబంధం లేదు నేను తీసుకోను నా ఆఫీస్ దగ్గర అర్జీ అయితే నేను తీసుకుంటాను అని అన్నారు. పోలీసు వారు చెప్పిన అర్జీ తీసుకోలేదు. అందువలన పిడి పరిష్కరించవలసినటువంటి సమస్యల మీద పిడి అర్జీ తీసుకోకపోవడంతో పిడి ఆఫీస్ కి ర్యాలీగా వెళ్లి పీడీకి అర్జీ ఇద్దామని వెళ్తే పిడి అర్జీ తీసుకోవడానికి రాలేదు. అనంతరం పోలీసులు కలగచేసుకొని పిడి తోటి మాట్లాడి ఇద్దరి మధ్య చర్చలు జరిపి అర్జి మీద చర్చలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలందరూ పాల్గొన్నారు. వచ్చే నెలలో వేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షులు బంకా సుబ్బారావు, సిఐటియు జిల్లా నాయకులు, మెడికల్ అండ్ హెల్త్ మెడికల్ రిప్స్ రాష్ట్ర నాయకులు చిరంజీవి అంగన్వాడీలకు సంఘీభావంగా పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగుల బదిలీలను సొంత మండలాల్లో, సొంత మున్సిపాలిటీల్లోనే నిర్వహించాలి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 23)

మార్కాపురం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలను సొంత మండలాల్లో, సొంత మున్సిపాలిటీల్లోనే నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ మార్కాపురం మున్సిపాలిటీలో ఈరోజు సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, జీవో నెం.5 వల్ల ఉద్యోగులు మానసిక ఆందోళనకు గురవుతున్నారని, సొంత ప్రాంతాల్లో ఉద్యోగం చేసే హక్కు అందరికీ ఉండాలన్నారు. వార్డు, గ్రామస్థాయి అధికారులకు సొంత మండలాల్లో పనిచేయకూడదనే నిబంధనపై సమీక్ష చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. "తక్కువ జీతాలు, ఎక్కువ పని" అనే వాస్తవ పరిస్థితిని ఉద్యోగులు వివరిస్తూ, రికార్డు అసిస్టెంట్‌ల కంటే తక్కువ పే స్కేల్ కలిగి ఉన్నవారిని ఇతర మండలాలకు పంపడం అన్యాయమని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కుటుంబాలతో విడిపోయిన ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. అంతేగాక, ఇప్పటి వరకు రెండు నోటిఫైడ్ ఇంక్రిమెంట్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సుమారు 2.4 లక్షల వాలంటీర్ల పని భారాన్ని ప్రస్తుతం సచివాలయ ఉద్యోగులు మోస్తున్నారని, వారు నిత్యం వివిధ శాఖల సర్వేలు, డేటా ఎంట్రీలు, నిబంధనల ప్రకారం నివేదికలు సమర్పించడంలో నిమగ్నమవుతున్నారని తెలిపారు. ఆరు సంవత్సరాలుగా సేవలో ఉన్నప్పటికీ, కొన్ని శాఖల్లో ప్రమోషన్‌లు లభించలేదని, మిగతా శాఖల్లో కూడా ప్రగతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమోషన్‌లు ఇచ్చిన అనంతరం రేషనలైజేషన్ చేస్తే ఉద్యోగులకు న్యాయం జరిగే అవకాశముందని సూచించారు.









## రూ.2.97 కోట్లతో ఏర్పాటు చేసిన స్క్రీనింగ్ మిషన్‌ను ప్రారంభించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 23)

చెత్తను శుభ్రం చేసేందుకు రూ.2.97 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేసిన స్క్రీనింగ్ మిషన్‌ను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సోమవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మార్కాపురం పట్టణంలో సేకరించిన చెత్తను అంతా పట్టణ శివారు ప్రాంతంలోని 6 ఎకరాల్లో నిల్వ చేసిన 33 వేల టన్నుల చెత్తను ఈ యంత్రం ద్వారా శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. ఈ శుభ్రం చేయడం ద్వారా వచ్చే మట్టిని రైతులు తమ పంట పొలాలకు ఎరువుగా వినియోగించుకోవచ్చన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంటలకు మంచి ఎరువుగా ఇది ఉపయోగపడతుందన్నారు. తమ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని మరోసారి నిరూపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు, మార్కెట్ యార్డు ఛైర్మన్ మాలపాటి వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, మాజీ మండల కన్వీనర్ రామాంజనేయరెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ వక్కలగడ్డ మల్లిఖార్జున, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీవీఆర్ సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బెల్లంకొండ విద్యాసంస్థలు సీఈవో, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి







(షణ్ముఖ వెలుగు, ఇంకొల్లు, జూన్ 23)

సోమవారం పర్చూరు నియోజకవర్గం ఇంకొల్లులో డీవీఆర్ సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బెల్లంకొండ విద్యాసంస్థల సీఈఓ, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరి, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ని, డీవీఆర్ విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ దగ్గుపాటి హితీష్ చెంచురామ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## బాధితులకు సత్వరమే న్యాయం అందించడమే లక్ష్యం

### ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో 83 ఫిర్యాదులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 23)

ప్రజల నుండి వచ్చే వివిధ రకాల సమస్యల యొక్క ఫిర్యాదులను పరిష్కారించుటయే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం' నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా నలుదిక్కులా నుండి వచ్చిన పిర్యాదుదారులతో అధికారులు ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదుల గురించి సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ వివాదాలు, జాబ్ ఫ్రాడ్, కుంటుంబ సమస్యలు, చీటింగ్ మరియు ఇతర సమస్యల గురించి ప్రజా ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, ట్రాఫిక్ సీఐ పాండురంగారావు, యస్బి ఎస్ఐ ఏ ఆంజనేయులు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ జనార్ధన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 28న ఛలో తెనాలి కరపత్రాలు విడుదల చేసిన దళిత నాయుకులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 23)

ఈ నెల 28వ తేదీన తెనాలిలో దళిత యువకుల పై పోలీస్ దాష్టికానికి నిరసనగా జరుగు ఛలో తెనాలి కార్యక్రమం కరపత్రాలను దళిత నాయుకులు విడుదల చేసారు. ఒంగోలు సిపిఐ పార్టీ కార్యాలయం లో సోమవారం దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కరవాది సుబ్బారావు కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి రఘురామ్ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ధార అంజయ్య న్యాయవాది రాఘవలు, మాల సంఘాల జేఏసి చైర్మన్ కొప్పోలు ఏడుకొండలు తదితరులు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు మాట్లాడుతు 2022 వ సంవత్సరం లో అప్పటి వైసిపి కి చెందిన హోమ్మంత్రి తానేటి వనిత మున్సిపాల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్ బాబు మహిళా కమీషన్ చైర్ పర్సన్ వాసి రెడ్డి పద్మ తదితరులు పై ఒంగోలు లో అప్పటి ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ మహిళా నాయుకురాళ్లు దాడి చేస్తే సాధారణ ఎస్సీ ఎస్టీ కేసు పెట్టేరేగాని హత్య యత్నం కేసు పెట్టలేదన్నారు. కానీ తెనాలి లో చిరంజీవి అనే కాన్స్టేబుల్ పోలీస్ మామూళ్ళ కోసం దళిత యువకులని వేధించి బెదిరించిన ఘటన లో చంపుతాం అని పిర్యాదు రాయించి తెనాలి పోలీస్ అధికారులు హత్య యత్నం బియన్ యస్ సెక్షన్ నమోదు చేసి జైలు కు పంపించారన్నారు.యర్రగొండపాలెనికి చెందిన మాదిగ మహిళ ఏసుమ్మ రేపల్లె రైల్వే స్టేషన్ లో 2022 వ సంవత్సరం ఏప్రిల్ 30 వ తేదీన గ్యాంగ్ రేప్ కు గురైతే చికిత్స కోరికు ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ లో చేర్చగా మే 2 వ తేదీన ఒంగోలు రిమ్స్ కు పరామర్శ గా వచ్చిన దళిత మంత్రుల బృందాన్ని అప్పటి జిల్లా ఎస్పీ, డిఎస్పీల సమక్షంలోనే తెలుగుదేశం మహిళమనులు దాడి చేసిన ఘటనను విధి నిర్వహణకు ఆటంకం కలిగించిన కేసు సాధారణ ఎస్సీ ఎస్టీ కేసు క్రైమ్ నెంబర్ 140/22గా ఒంగోలు వన్ టౌన్ లో నమోదు చేశారేగాని అప్పటి తెలుగుదేశం పార్టీ ముద్దాయిలను ఎవరిని నడి రోడ్ పై కాదు కదా కనీసం పోలీస్ స్టేషన్ లో కూడా హింసించకుండా చట్ట ప్రకారం కోర్ట్ కు పెట్టారన్నారు. దళిత హోమ్ మంత్రి వనిత విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తదితరులు పై దాడి చేసిన ఘటనలో ఒంగోలు పోలీస్ లు చట్ట ప్రకారం వ్యాహరించారన్నారు. తెనాలి పోలీస్ అధికారుల్లగా నిందితులను పోలీస్ లాటిలతో కొట్టలేదాన్నారు. అలాగే ఒంగోలు లో 2023 వ సంవత్సరం లో మోట నవీన్ రాజా అనే ఇద్దరు ఎస్టీ ఎరుకుల యువకులపై 2023 వ సంవత్సరం జూన్ నెల 19 వ తేదీన రామాంజనేయులు అను అగ్ర కులానికి చెందిన రౌడీ బ్యాచ్ దాడి చేసి నోట్లో మూత్రం పోసిన ఘటన వీడియో వైరల్ కావడం తో విధుల్లో నిర్లక్ష్యం వహించారాని అప్పటి తాలూకా సిఐ దళితుడైన రాంబాబు, ఎస్ఐ శ్రీనివాస్‌రావు ను వైసిపి ప్రభుత్వం సస్పెండ్ చేసిందన్నారు. కానీ తెనాలి దళిత యువకుల పై పోలీస్ అమానుష దాడి ఘటనలో కనీసం బదిలీ చెయ్యలేదన్నారు. పైగా ప్రస్తుత హోమ్ మంత్రి అనిత పోలీస్ కొడితే తప్పేంటి అని తెనాలి పోలీస్ చట్ట విరుద్ధ భహిరంగా వీడియో చర్య కు వంత పాడటం కూటమి ప్రభుత్వ కుటిల నీతికి నిదర్శనం అన్నారు. కూటమి ప్రభుత్వం లో ఎస్సీ కమీషన్ చైర్మన్ గా నియమితులు ఐనా మాజీ మంత్రి జవహర్ ఇంతవరకు తెనాలి దళిత మానవక్కుల ఉల్లాంగణ పై స్పందించలేదాన్నారు. కావున తెనాలి దళిత యువకుల పై పోలీస్ దాస్టికానికి నిరసన గా తెనాలి టూ టౌన్ సిఐ రాములు నాయక్, త్రి టౌన్ సిఐ రమేష్ బాబులను ఎస్సీ ఎస్టీ కేసు ప్రకారం అరెస్ట్ చెయ్యాలని రాజ్యాంగ నిపుణురాలు హోమ్ మంత్రి అనిత దళిత జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని సీనియర్ దళిత నాయుకులు కరవాది సుబ్బారావు నీలం నాగేంద్ర రావు, రఘురామ్ దార అంజయ్య లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ రావు భారత్ పార్టీ అధ్యక్షులు రామలింగం, పాటిపండ్ల సిద్దయ్య, వై శివారెడ్డి, మిడసల మల్లికార్జునరావు, పిల్లి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## డీజేఆర్ ట్రస్ట్‌కు లక్ష రూపాయలు ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 23)

సోమవారం ఉదయం ఒంగోలు నగరంలోని ఎమ్మెల్యే నివాసం నందు ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు , దామచర్ల నాగ సత్యలతలకు ఒంగోలు నగరం 36వ డివిజన్ కు చెందిన మాదల తిరుపతిరావు డీజేర్ ట్రస్ట్ కు 1,00,000 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్ ద్వారా ఎంపికైన 100 మంది విద్యార్థులకు డీజేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 6 నుండి 10వ తరగతి వరకు పూర్తిగా అయ్యే ఖర్చు అంత ట్రస్ట్ భరించడం జరుగుతుందన్నారు. ఆ అవసరాలకు ఈ సహాయం అందజేయాలి తెలిపారు.

## క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

### 5 రోజులపాటు జరగనున్న ప్రోగ్రామ్







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 23)

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డీపీ) సోమవారం ప్రారంభమైనట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి తెలిపారు. కళాశాలలోని రామానుజన్ సెమినార్ హాల్ లో ఐదు రోజుల పాటు ఈ కార్యక్రమం జరగనుంది. నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రిసెర్చ్ చెన్నై, క్విస్ ఇంజనీరింగ్ కాలేజి సంయుక్తంగా ఈ ఎఫ్ డీపీ నిర్వహిస్తున్నారు. దాంట్లో భాగంగా పెడగాగి స్ట్రాటజీస్ ఫర్ 21 సెంచరీ అనే అంశంపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించనున్నారు. ఎన్‌ఐటీటీఆర్‌కు చెందిన ప్రొఫెసర్ కె.ఎస్ గిరిధరన్, డాక్టర్ ఎం. అనిల్ కుమార్ లు రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం మారుతున్న ట్రెండ్స్, విధానాన్ని బట్టి టీచింగ్‌లో రావాల్సిన మార్పులు, విధానాలను ఈ ఐదు రోజుల కార్యక్రమంలో వివరించనున్నట్లు వాళ్లు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల డీన్ అకడమిక్స్ డాక్టర్ సత్య మెహర్ పర్యవేక్షిస్తున్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో హెచ్‌వోడీలు, డీన్‌లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దామచర్లను మర్యాద పూర్వకంగా కలిసిన ఎక్సైజ్ సూపరింటెండెంట్ షేక్ అయేషా బేగం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 23)

ఒంగోలు ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా నియమితులైన షేక్ అయేషా బేగం సోమవారం నగరంలోని ఎమ్మెల్యే నివాసం నందు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావును మర్యాద పూర్వకంగా కలిసారు. పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సచివాలయ సిబ్బందిని వారి వారి మండలాల్లోనే నియమించాలి

## జీవో నెంబర్ 5ను సవరించాలి

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జూన్ 23)

సోమవారం బాపట్ల, బాపట్ల చుట్టుపక్కల ఉన్న రాష్ట్రస్థాయి గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చేరేలాగా విన్నపాలు రాసుకుని సంబంధింత అధికారులకు అందజేశారు. మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ అయ్యా ముఖ్యమంత్రి ఇప్పటికే మేము విధుల్లో చేరి ఆరేళ్లు పూర్తయింది. మా ఉద్యోగులందరికీ ప్రమోషన్ ఇచ్చిన తర్వాతే ట్రాన్స్ఫర్ చేయాలని, కొన్ని శాఖల ఉద్యోగులకు ఇప్పటికీ సరైన ప్రమోషన్స్ చానల్స్ ఏర్పాటు చేయలేదు. ఇలాంటి శాఖలకు వెంటనే ప్రమోషన్ ఏర్పాటు చేయాలని, ప్రొబేషన్ డిక్లరేషన్ ఆలస్యమైన తొమ్మిది నెలల సర్వీస్ చేసిన కాలానికి వెంటనే ఏరియల్ మంజూరు చేయాలని, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ఏ క్యాటగిరి కింద వస్తున్నారో స్పష్టత ఇవ్వాలని, రెండు సంవత్సరాల ప్రొబేషన్ కాలానికి గాను రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, ఒకే సమయంలో రెండు మూడు శాఖల బాధ్యతలు వహించాల్సి ఉందన్న పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రతి కేడర్ కు ఒకే శాఖకు (మాతృ శాఖ) బాధ్యత వహించేటట్లు సర్వీస్ రూల్స్ ఫ్రేమ్ చేయాలని, డిగ్రీ అర్హతలతో ఉద్యోగాలు పొందిన మాకు జూనియర్ అసిస్టెంట్ క్యాడర్గా పరిగణించి సీనియర్ అసిస్టెంట్ పేస్కేల్ వెంటనే అమలు చేయాలని, జీవో నెంబర్ 5 ను సవరించి సచివాలయ ఉద్యోగుల ట్రాన్స్ఫర్‌లో సొంత మండలాల్లో, మున్సిపాలిటీ, కార్పొరేషన్ పరిధిలో వర్క్ చేయుటకు అనుమతి ఇవ్వాలన్నారు. రేషనలైజేషన్ ప్రక్రియ ప్రక్రియలో సర్ప్లస్ ఉద్యోగులను ఎలా ఉపయోగించబోతున్నారో అనే విషయంపై స్పష్టత కంప్లీట్ అయిన తరువాత మాత్రమే ట్రాన్స్ఫర్లు నిర్వహించాలని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు విన్నవించుకుంటు వేడుకున్నారు. సత్వరమే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మా సమస్యలపై స్పందించి మాకు న్యాయం చేయాలని, పోస్ట్ గ్రాడ్యుయేట్ చేసిన మమ్మల్ని రోడ్లపై పడకుండా చూడాలని కూటమి ప్రభుత్వ పెద్దలకు మా విన్నపాన్ని విన్నవించుకుంటున్నామని సచివాలయం సిబ్బంది అన్నారు.




# నియోజకవర్గ విద్యాశాఖ పై దృష్టి సారించిన ఎమ్మెల్యే కందుల

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 23)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మార్కాపురం నియోజకవర్గంలోని పలు పాఠశాలలో ఉన్న వివిధ సమస్యల గురించి విద్యాశాఖకు చెందిన డిప్యూటీ డీఈవో, నాలుగు మండలాల ఎంఈఓలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కాపురం నియోజకవర్గంలో చదివే ప్రతి విద్యార్థి మంచి నాణ్యమైన విద్యను అభ్యసించేందుకు తను ఏ విషయంలోనైనా చొరవ చూపటానికి సిద్ధంగా ఉన్నానని విలువలతో కూడిన విద్యను విద్యార్థిని, విద్యార్థులకు అందించేందుకు డిప్యూటీ విద్యాశాఖ అధికారి, నాలుగు మండలాల ఎంఈఓలను వారి విలువైనటువంటి సలహాలను తీసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని హైస్కూళ్లలో విద్యనభ్యసిస్తున్న ఎనిమిదవ తరగతి నుంచి పదో తరగతి వరకు గల విద్యార్థులకు యోగ తరగతులు నిర్వహించుటకు సాధ్యాసాధ్యాలను పరిశీలించమని కోరారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నియోజకవర్గస్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు మంచి నగదు బహుమతి అందించుటకు, విద్యను బోధించిన ఉపాధ్యాయులకు కూడా మంచి నగదు బహుమతి అందించుటకు నియోజకవర్గ శాసనసభ్యులుగా తాను సిద్ధంగా ఉన్నట్లు ఈ సమావేశంలో అధికారులకు వివరించడం జరిగింది. నియోజకవర్గంలోని 4 మండలాలలో ఎంత మంది ఉపాధ్యాయులు బోధిస్తున్నారు మరియు ఎన్ని ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయి తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈనెల 27వ తేదీన తిరిగి మరోసారి డిప్యూటీ విద్యాశాఖ అధికారి, నాలుగు మండలాల విద్యాశాఖ అధికారులు, నియోజకవర్గంలోని అన్ని హైస్కూల్లో పనిచేస్తున్న హెడ్మాస్టర్లు , ఫిజికల్ డైరెక్టర్లతో మరోసారి ఆత్మీయ సమావేశం జరపాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని విద్యా శాఖ అధికారులు శాలువాతో సత్కరించారు. సమావేశంలో అధికారులతో పాటు తెలుగుదేశం మండల కన్వీనర్ కాకర్ల శ్రీను యాదవ్, కొనకనమిట్ల మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.



# కరేడులో బలవంతపు భూసేకరణను ఆపాలి

## సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల పర్యటనలో నిర్వాసితులు వెల్లడి







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 23)

కరేడు పరిధిలో ఇండో ఇండోసోల్ కంపెనీకి మొదట విడతగా 1345 ఎకరాల భూమిని, అట్లాగే ప్రజాభిప్రాయాలను పరికరంలోకి తీసుకోకుండా ఏకపక్షంగా కరేడు రామకృష్ణాపురం, ఉప్పరపాలెం, పొట్టేనుగుంట వంటి ఎస్సీ, ఎస్టీ కాలనీలను ఖాళీ చేయించి,ఆ ప్రాంతాన్ని పరిశ్రమల అభివృద్ధి పేరుతో ప్రవేట్ కంపెనీలకు అప్పనంగా అప్పజెప్పాలని ఈనెల 19న ప్రభుత్వం వారు పత్రికా ముఖంగా ప్రకటన జారీ చేయడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు కరేడు లోని నిర్వాసిత కాలనీలు కరేడు రామకృష్ణాపురం, ఉప్పరపాలెం, ఇందిరా నగర్ కాలనీలలో పర్యటించి, నిర్వాసితులతో మీటింగ్ ఏర్పాటు చేసి ముఖాముఖి చర్చించారు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ఏర్పాటుచేసిన సభలలో మాట్లాడారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే అజయ్ కుమార్ మాట్లాడుతూ కరేడులో పరిశ్రమల అభివృద్ధి కొరకు భూసేకరణకు జీవో ప్రభుత్వం వారు జారీ చేసిన తర్వాత గ్రామసభలు నిర్వహించి, ఆయా గ్రామసభలలో నిర్వాసితుల అభిప్రాయాలను తెలుసుకోవాలని అన్నారు. అలా చేయకుండా, ప్రభుత్వాధికారులు ప్రజాభిప్రాయాలతో సంబంధం లేకుండా భూసేకరణకు నోటిఫికేషన్ ఇవ్వటం సరైనది కాదని అన్నారు. అందువలననే దళితులు, గిరిజనులలో మా భూముల పోతాయి, మా బ్రతుకుతెరువు పోతుంది, మా ఇల్లు పోతాయి, మా పొలాలు తీసుకుంటారనే అభద్రతా భావన నిర్వాసితులలో నెలకొన్నదని పేర్కొన్నారు. ఈ విషయాలన్నీ ప్రజా ప్రతినిధుల కు తెలియకుండానే జరుగుతుందా అని ప్రశ్నించారు. ఎక్కడ అభివృద్ధి జరిగినా, అక్కడ నష్టపోయేది పేద వర్గాలేదని, ఎస్సీ,ఎస్టీలు, వ్యవసాయ కూలీలు, బలహీనవర్గాలు, రైతులేనని అన్నారు. పరిశ్రమల పేరుతో నెల్లూరు జిల్లాలో కృష్ణపట్నం, రామాయపట్నం లాంటి ప్రాంతాలలో ప్రభుత్వం భూ సేకరణ చేసిందని, అక్కడ నిర్వాసితులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేటికీ పూర్తిగా అమలుకాకుండా ఉన్నాయని తెలిపారు. ఈ నియోజకవర్గంలోనే రామాయపట్నం పోర్టు పరిధిలో జరిగిన భూ సేకరణ ప్రాంతాలలో నిర్వాసిత కాలనీలకు కనీస వసతులు నేటికీ నోచుకోలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం కరేడు ప్రాంతంలోని నిర్వాసితులకు కూడా అన్యాయమే చేస్తుందని తెలిపారు. ఈ అన్యాయాన్ని ప్రశ్నించేందుకు, నిర్వాసితులకు న్యాయం జరిగేందుకు సిఐటియు అండగా ఉండి పోరాడుతుందని తెలిపారు. నిర్వాస్తులు ఐక్యంగా ధైర్యంగా ఉండాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ. పుల్లయ్య మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నిర్వాసితులకు ఇప్పుడున్న ప్రభుత్వ ధర కంటే, మూడు రెట్లు కలిపి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిర్వాసిత కుటుంబాలలో నిరుద్యోగ యువతకు కోరారు. ఈ ప్రాంతంలోనే యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ పచ్చని పంటలు పండే విలువైన భూములను, పండ్ల తోటలను పండించే భూములను పరిశ్రమలకు ఇవ్వటం సరి కాదని పేర్కొన్నారు. గ్రామ సభలను పెట్టి రైతుల నిర్వాసితుల అభిప్రాయాలను తెలుసుకోవాలని, వారి అభిప్రాయాలకు అనుగుణంగా భూ సేకరణ జరిగితే ఎవరికీ నష్టం ఉండదని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆ రకంగా ఆలోచించాలని కోరారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మూలం.రమేష్ మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వ భూములు తీసుకోవాలి తప్ప, నిత్యం3 పంటలు పండే పండ్ల తోటలను, మాగాన్ని ప్రాంతాలను,ఎస్సీ ఎస్టీల భూములను నేరుగా తీసుకుంటున్నట్టు నోటిఫికేషన్ లో జారీ చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వానికి ప్రజాభిప్రాయాలు పట్టవా అని అన్నారు. ఎక్కడ భూసేకరణ జరిగిన అక్కడ నష్టపోతున్నది బలహీనులేనని అన్నారు. నిర్వాసితులు తరఫున నికరంగా ప్రజా సంఘాలు నిలబడతాయని, పోరాడుతాయని, న్యాయం జరుగుతుందని, నిర్వాసితులు అందరూ కలిసి రావాలని, ఐక్యంగా ఉండాలని కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు పరిధిలోని సాలిపేట ప్రాంత నిర్వాసితులకు నేటికీ ఇళ్ల స్థలం ఇవ్వలేదని పేర్కొన్నారు. నిర్వాసితులకు 9. 91,000 ఇస్తే ఇల్లు కట్టుకోవడానికి ఏ మాత్రం సరిపోలేదని, ప్రభుత్వం ఇచ్చిన ఐదు సెంట్ల స్థలమే మిగిలిందని అన్నారు. నేటికీ ఆ ప్రాంతంలో స్మశాన స్థలం కూడా ఇవ్వలేదని తెలిపారు. పోరాటం చేస్తేనే నిర్వాసితులకు న్యాయం జరుగుతుందని, మీకు అండగా సిఐటియు ఉంటుందని, ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ మీటింగ్ లో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఏ గౌస్ మాట్లాడారు.

ఈ సభలన్ని సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ అధ్యక్షతన జరిగాయి. ఈరోజు ఉదయం నుండి జరిగిన సభలలో కరేడు రామకృష్ణాపురంలో పొన్నం రామలక్ష్మ మ్మ, కత్తి మహేష్, శేషమ్మ లు మాట్లాడారు. కరేడు ఉప్పరపాలెంలో గంజి శ్రీనివాసులు, గంజి కోటేశ్వరరావు, రామకోటయ్య, అనసూయమ్మ, పిచ్చమ్మ, కోటమ్మ లు మాట్లాడగా, కరేడు ఇందిరానగర్ కాలనీలో పొట్లూరు రవి, మల్లవరపు వెంకటేశ్వర్లు మాట్లాడారు. మేము భూములు ఇవ్వము. బలవంతపు సేకరణ ఆపాలి. గ్రామ సభలు పెట్టి ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవాలని కోరారు. ఏకపక్షంగా ప్రభుత్వం వారు నోటిఫికేషన్ జారీ చేయడం ఏమిటని ప్రశ్నించారు. అనంతరం కరేడు ఉప్పరపాలెంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు, కరేడు రామకృష్ణాపురం తుఫాను షెల్టర్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల సిఐటియు నాయకులు ఎస్ డి గౌస్ బాషా, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దువ్వూరి జాన్, ఐద్వా మహిళా సంఘం నాయకులు మల్లవరపు లలితమ్మ, గంజి రమణమ్మ, డివైఎఫ్ఐ నాయకులు కత్తి అనిల్, కత్తి దుర్గాప్రసాద్,వీసం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత పోరు నిరసనలో పాల్గొన్న కనిగిరి వైసీపీ యువత

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 23)

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అదేశాల మేరకు అధికార టీడీపీ కూటమి పాలనలో చోటుచేసుకుంటున్న అన్యాయాలను నిరసిస్తూ ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన విధంగా నిరుద్యోగ యువతకు నెలకు రూ.3,000 తక్షణమే ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న యువత పోరు కార్యక్రమంలో భాగంగా, ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన



కార్యక్రమానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కనిగిరి నియోజకవర్గ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ జెండా ఊపి జిల్లా కేంద్రానికి బయలుదేరారు. ఆయన్ను అనుసరిస్తూ, కనిగిరి నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, యువజన శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు వాకమళ్ల రాజశేఖర్‌రెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, చెన్నుపాటి వెంకట్రావు చౌదరి, మేకల మాల్యాద్రి, ఎలిక రమణయ్య, కుమ్మరికుంట రవి, ఉండేల వెంగళరెడ్డి, సారెడ్డి నాగార్జునరెడ్డి, తాతపూడి సురేష్ బాబు, పోలక సిద్ధారెడ్డి, సంగటి మహేంద్రరెడ్డి, గోన జేమ్స్, షేక్ నాయబ్ రసూల్, షేక్ రసూల్, పరిమి వెంకట్రావు చౌదరి, చెన్నుపాటి చెన్నయ్య చౌదరి, తమ్మనేని శివరామిరెడ్డి, తమ్మినేని గోవిందరెడ్డి, రంగయ్య, తాతపూడి నాని, తమ్మినేని ఉమా శంకర్‌రెడ్డి, రాయల బ్రహ్మయ్య, సోము బాల చౌడారెడ్డి, జొన్నలగడ్డ ప్రహల్లాద్, సీదనబోయిన గిరిబాబు, మిట్ట రమేష్‌రెడ్డి, సైకం శివారెడ్డి, కోండ్రు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పన అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## ప్రజలందరూ పురపాలక అభివృద్ధికి సహకరించాలి

## రౌడీయిజం హింసను ప్రేరేపించేలా జగన్మోహన్‌రెడ్డి యాత్రలు

## 24.63 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు బాధితులకు అందజేత

## ఏడాది కాలంలో అభివృద్ధి పథంలో రాష్ట్రం

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 23)



కందుకూరు పురపాలక సంఘంలో జరిగే అభివృద్ధి పనులకు ప్రజలందరూ సహకరించాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఉదయం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించారు.. కందుకూరు నియోజకవర్గం లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ , యువ నాయకులు మంత్రి నారా లోకేష్ సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. కందుకూరు మండలంలోని అన్ని గ్రామాలకు తాగునీరు అందించేందుకు 22 కోట్ల రూపాయిలతో టెండర్లు పిలవడం జరిగిందన్నారు. అలాగే గత ప్రభుత్వ నిర్లక్ష్యపాలనతో వ్యవసాయ రంగం నష్టపోయిందని గుర్తు చేస్తూ ప్రస్తుతం ప్రతి నియోజకవర్గానికి సుమారు 3కోట్ల రూపాయలు నిధులను నీటిపారుదల ప్రాజెక్టుల నిర్వహణ కొరకు కేటాయించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు అంతర్జాతీయ యోగా దినోత్సవం నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఒక మాజీ ముఖ్యమంత్రి హోదాలో జగన్మోహన్ రెడ్డి మీడియా సమావేశంలో రప్పా రప్పా నరుకుతానంటే మంచిదే కదా అంటూ జగన్ మాట్లాడటం రౌడీయిజం హింసను ప్రేరేపించేలా ఉన్నాయని, జగన్ పరామర్శ యాత్ర పేరుతో రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రత ప్రధానమైన బాధ్యతగా భావిస్తూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అనేక మంది నిరుపేదలకు ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాకుండా, వైద్యం చేయించుకున్న బాధితులకు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంత మొత్తంలో అయినా ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే తెలిపారు. కందుకూరు నియోజకవర్గంలో ఇప్పటికే 3 కోట్ల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ , ఎల్ఓసి చెక్కులను బాధితులకు అందించామని తెలిపారు. సోమవారం మరో 27 మందికి రూ.24,63,000ల చెక్కులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇంత మొత్తంలో సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, పార్టీ నాయకులు ఉప్పుటూరు శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, గోచిపాతల మోషే, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ,




# ప్రతి అర్జీదారుని సమస్య పరిష్కారానికి బదులివ్వాలి

## జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జూన్ 23)

పిజిఆర్ ఎస్‌లో ఫిర్యాదు చేసిన ప్రతి అర్జీదారుని సమస్య పరిష్కారమైన తదుపరి లిఖితపూర్వకంగా తెలుగులోనే బదులు ఇవ్వాలని జిల్లా రెవిన్యూ అధికారి జి .గంగాధర్ గౌడ్ సూచించారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో డిఆర్ఓ అధ్యక్షతన జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు లిఖితపూర్వకంగా అధికారులకు వినతిపత్రాలను అందించారు. మా సమస్యల పరిష్కరించాలంటూ అభ్యర్థించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే పరిష్కరిస్తామని జిల్లా రెవెన్యూ అధికారి హామీ ఇచ్చారు. గడువులోగా అర్జీలు పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. పెండింగ్ లో లేకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిష్కరించిన తదుపరి వారికిచ్చే ధ్రువీకరణ పత్రం తెలుగులోనే ఉండాలన్నారు. 70 శాతం అర్జీలకు సక్రమంగా సమాధానం ఇవ్వడం లేదని ఆయన చెప్పారు. పీజీఆర్ఎస్ అర్జీలపై నిర్లిప్తంగా ఉండరాదన్నారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు. పిజిఆర్ఎస్ అర్జీలపై ఆడిట్ నిర్వహించాలన్నారు. ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి గ్లోరియా, ఉప కలెక్టర్ లవన్న, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గానాల రామమూర్తి వర్ధంతి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 23)

పొదిలి పట్టణంలోని విశ్వబ్రాహణ ఆరామ క్షేత్రంలో పొదిలి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో రావ్ బహదూర్ పండిత గానాల రామమూర్తి 89 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పొదిలి విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు శామంతపూడి నాగేశ్వరరావు హాజరై గానాల కృషిని కొనియడారు. ప్రతి ఒక్క విశ్వబ్రాహ్మణుడు గానాల రామమూర్తి సేవల గురించి తెలుసుకొవాలని బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడి విశ్వబ్రాహ్మణులను బీసీ జాబితాలో చేర్చిన మహనీయుడని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గానాల రామమూర్తి చిత్ర పటానికి పూల మాలలు వేశి నివాళులు అర్పించారు. అనంతరం ఒక నిమిషం మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ నాయకులు నూతక్కి నాగేశ్వరరావు, ఆరికట్ల ప్రసాద్, చంద్రశేఖర్, కొటయ్య, నారాయణ, గొవిందయ్య, బ్రహ్మం, మహిళ నాయకురాలు వినుకొండ శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరిలో నీటి ఎద్దడి రానివ్వం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 23)


కనిగిరి ప్రజలకు నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. సోమవారం కనిగిరి పట్టణంలోని 8వ వార్డులో ట్యాంకర్ల ద్వారా కొనసాగుతున్న నీటి సరఫరాను కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పరిశీలించ్చారు.ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు.పట్టణంలో ఎక్కడైనా నీటి ఎద్దడి వచ్చినట్లయితే వెంటనే సచివాలయం సిబ్బంది దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# డివిఆర్ సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవ దృశ్యమాలిక

























On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com



# డివిఆర్ సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవ దృశ్యమాలిక










































## ఘనంగా భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 23)
భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని బీజేపీ నాయకులు కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కాశ్మీర్ స్వయం ప్రతిపత్తి ఐక్యభారత్‌కు తీవ్ర ప్రతిబంధకమని, "ఏక్ దేశ్ మే దో విధాన్, ది నిశాన్ , దూ ప్రధాన్ నహీ చలేంగే, నహీ చలెంగే" అని నినదిస్తూ సమైక్య భారతి కోసం తన ప్రాణాలను అర్పించి విశిష్ట త్యాగ చరిత్ర శ్యాం ప్రసాద్ ముఖర్జీ సొంతం అని ఒక విద్యావేత్తగా, ఉద్యమకారుడుగా, పరిపాలకుడిగా, రాజకీయ నాయకుడిగా దేశానికి విశేష సేవలు అందించిన డాక్టర్ శామప్రసాద్ ముఖర్జీని స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు నారాయణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నవీన్, నియోజకవర్గ కో-కన్వీనర్ శ్రీనివాస్, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మల్లెల గోమ్స్, సీనియర్ నాయకులు సుబ్రమణ్యం, మస్తానయ్య, అంబాల కిషోర్, అశోక్, సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం, బాపట్ల జిల్లాల అసిస్టెంట్ డైరెక్టర్‌గా సీహెచ్ సువార్త



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 23)
ప్రకాశం జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలో ప్రకాశం, బాపట్ల జిల్లాల అసిస్టెంట్ డైరెక్టర్‌గా సి హెచ్ సువార్త బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెను కలిసిన నవ్యాంధ్ర దివ్యాంగుల హక్కుల సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ముల్లా మదర్ వలి బొకే ఇచ్చి అభినందనలు తెలిపారు.

## నాదెళ్ల వెంకట సుబ్బారావు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 23)
కందుకూరు మండలం కోవూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాదెళ్ల వెంకట సుబ్బారావు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుబ్బారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నాదెళ్ల వెంకట రమణయ్య, గోచిపాతల మోషే, షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, రెబ్బవరపు మాల్యాద్రి, ముప్పవరపు వేణు, భవనాసి వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

# అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 23)
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)వేదికలో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, శ్రీధర్, జాన్సన్, కుమార్‌లతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటిజాప్యానికి తావులేకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుని సంతృప్తే ధ్యేయంగా అర్జీల పరిష్కారతీరు వుండాలని స్పష్టం చేశారు. అర్జీలు రీ-ఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలన్నారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## జాతిపిత గానాల రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విశ్వబ్రాహ్మణులు



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జూన్ 23)
విశ్వబ్రాహ్మణ జాతిపిత బ్రహ్మశ్రీ గానాల రామ్మూర్తి వర్ధంతి వేడుకలు మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మర్రిపూడిలో ఘనంగా నిర్వహించారు. సోమవారం బ్రహ్మశ్రీ పండిత గానాల రామమూర్తి 89 వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి సంఘీయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం 563/73 అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశ్వబ్రాహ్మణ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఈదుమూడి రవి ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ బ్రహ్మశ్రీ గానాల రామ్మూర్తి విశ్వబ్రాహ్మణ జాతికి చేసిన సేవలు కొని ఆడుతూ ఆయన 1930 మద్రాస్ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల ఎమ్మెల్సీగా పని చేశారని ఆయన చొరవతో విశ్వబ్రాహ్మణులను బిసిబిలో చే ర్చేందుకు ఆయన చేసి న కృషి మరువలేనిదన్నారు.ఆయన విశ్వబ్రాహ్మణ జాతికి చేసిన సేవలను కొనియాడారు. ఆ రోజుల్లోనే ఆయన చేసిన సేవలు మరువలేనివి అందుకే ఆయన్ని విశ్వబ్రాహ్మణ జాతిపిత అని పిలుచుకుంటామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లావిశ్వబ్రాహ్మణ సంగం మహిళా అధ్యక్షురాలు సామంతపూడి విజయలక్ష్మి బాలసుబ్రమణ్యం, సుబ్రహ్మణ్య సంఘం ప్రతినిధులు ఈదుమూడి గురుబ్రహ్మం పార్టీ బాలసుబ్రమణ్యం, లింగాల సాయి, ఈదు మూడి వీరబ్రహ్మం, చిన్న వీరయ్య, ఈ సాయి తరుణ్‌లు పాల్గొన్నారు.

## దాతృత్వాన్ని చాటుకున్న మానవతా మూర్తి పరుచూరి వెంకట సత్యనారాయణ



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 23)
పొదిలి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి ఇప్పటికే ఎందరో దాతలు తమ యొక్క అమూల్యమైన భారీ విరాళాలతో ముందుకు వెళ్తూ ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్న ఈ తరుణంలో నేను సైతం అంటూ పొదిలి చిన్న బస్టాండ్ సెంటర్లోని అనంతలక్ష్మి షూ మార్ట్ అధినేత పరుచూరి వెంకట సత్యనారాయణ తనకు తానుగా మానవత భవన నిర్మాణంలో పాలుపంచుకోవాలి అనుకుంటూ సోమవారం పొదిలి మానవతా చైర్మన్ శ్రీ మువ్వల పార్థసారధి కి తనవంతుగా 20వేల రూపాయలను విరాళంగా ఇవ్వాలని ఉందన్నారు. ఆయనకు తెలుపగా వెంటనే స్పందించిన పార్ధసారథి, కమిటీ సభ్యులతో కలిసి వెళ్లి వారికి శాలువా కప్పి అభినందనలు తెలియజేస్తూ మీలాంటి వారిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకకుని మానవత్వాన్ని చాటుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో పొదిలి మానవత స్వచ్ఛంద సేవా సంస్థలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి శ్రీ విశ్వవికాస భారతి సేవా సంస్థ సాయం

### ఎంఎల్‌టీ కోర్స్ చదివేందుకు సహాయ, సహకారాలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 23)
శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ తరపున బొమ్మరిల్లు అనాధ శరణాలయంలో ఉన్న కందేపి సుదర్శన్ పేద విద్యార్థిని 2025-26, విద్యాసంవత్సరానికి గాను శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఒంగోలు ఆంధ్రకేసరి కాలేజీలో ఎంఎల్‌టీ కోర్స్ దాతల సహాయ, సహకారములతో చదివించడం జరుగుతుంది. ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నవారు గౌరవ సలహాదారులు దేవూరి వెంకట్రావు , అధ్యక్షుడు అద్దేపల్లి శివరామరాజు, విశ్వ వికాస భారతి సేవా సంస్థ వ్యవస్థాపకులు పోతులూరి శివ బ్రహ్మాచార్యులు గౌరవ సలహాదారులు నిమ్మల అనిల్ కుమార్ బ్రహ్మశ్రీ కొండిపర్తి లీలాజయకృష్ణమాచార్య, బొమ్మరిల్లు నిర్వాహకులు రాజ్యలక్ష్మి కాసిమ్ తదితరులు పాల్గొని విద్యార్థిని కాలేజీలో జాయిన్ చేశారు. సహకరించిన వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన దినోత్సవం ఘనంగా నిర్వహణ

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 23)
శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని మా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని బిజెపి పార్టీ ఆఫీసు వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ పండిట్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ "ఏక దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ చాలేం గే" అనే నినాదంతో జాతీయ ఏకతకు తన జీవితాన్ని అంకితం చేసిన మహానాయకుడు. ఆయన త్యాగం భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని, ఈ సందర్భంగా ఆయన జీవిత పాఠాలు, భావజాలం గురించి ప్రసంగించారు. అనంతరం పుష్పాంజలితో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం భావోద్వేగపూరితంగా, దేశభక్తితో నిండిన వాతావరణంలో ముగిసింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోకన్వీనర్ ఎస్డి ఖాదర్బాషా, మండల అధ్యక్షుడు దోర్నాల రమణారెడ్డి, టౌన్ అధ్యక్షుడు యుద్ధం మహేష్, యూత్ ప్రెసిడెంట్ ఎస్కే రఫీ, సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, లక్ష్మీనారాయణ, నూతక్కి నాగేశ్వరరావు ప్రముఖ నేతలు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.





